## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠకుల్లో ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మొదలైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 41 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00





## రైల్వే పెండింగ్
# ప్రాజెక్టులు పూర్తి చేయండి

- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాటక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

**(ఆకాంక్ష న్యూస్)**

హైదరాబాద్, సెప్టెంబర్ 11 : పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉం డాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉ ంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు, వివిధ విభాగాల ఉ న్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

2 లో

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

## - అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి - ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ



**(ఆకాంక్ష న్యూస్)**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉ ంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది. కొండ ప్రాంతాలలో ఉండే

2 లో

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- మహారాష్ట్ర గవర్నర్‌గా రాజీనామా...
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము



**(ఆకాంక్ష న్యూస్)**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 : ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉ పరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది.

2 లో



# అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసంఎందరో ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ



**(ఆకాంక్ష న్యూస్)**

హైదరాబాద్,సెప్టెంబర్ 11 : విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

2 లో



## బిల్లుల ఆమోదంలో
# గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు


## - కేసులో ముగిసిన విచారణ... తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం

న్యూఢిల్లీ, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 11 : పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయంలోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును

2 లో

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

## - అధికారులను అప్రమత్తం చేసిన సిఎం
## - సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 11 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశిం చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు.

2 లో

# గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

## - రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు
## - ట్వీట్ చేసిన కెటిఆర్



**(ఆకాంక్ష న్యూస్)**

హైదరాబాద్,సెప్టెంబర్ 11 : గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్ధత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమ యిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవ కలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి

2 లో

# జూబ్లీహిల్స్ పోటీలో లేను

## దానం నాగేందర్ స్పష్టీకరణ



హైదరాబాద్, **(ఆకాంక్ష న్యూస్)** సెప్టెంబర్ 11 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కాంగ్రెస్ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తాను పోటీలో ఉన్నట్లుగా వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఆదర్శ్‌నగర్‌లోని న్యూ

2 లో

## యూరియా కృత్రిమ కొరతకు
# కాంగ్రెస్ కారణం

## - జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్
## - మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

**(ఆకాంక్ష న్యూస్)**

హైదరాబాద్, సెప్టెంబర్ 11 : కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్య క్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలం గాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ.. ప్రతి అంశంలోనూ



రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉ ందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42

2 లో







## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి

సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు.

## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

మొదటిపేజీ తరువాయి

రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదే రోజు 1730వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయి తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు- రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేసారని మంత్రి తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వన సంపద సంరక్షణ కొరకు జీవితములను త్యాగము చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరము నుండి ఇప్పటివరకు 22మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరములకు పాల్పడిన నేరస్తులను పట్టుకొనుటలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినారని ఈ సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు. అదేవిదంగా అడవులు మరియు వన్య ప్రాణులను రక్షించటంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషి చేసి అటవీ రక్షణలో భాగంగా 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు అలాగే మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10375 అటవీ భూ ఆక్రమణ కేసులను కూడా పెద్దసంఖ్యలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025 సంవత్సరంలో రూ. 149.66 కోట్ల కలపకు గాను 96813 కేసులు నమోదు చేసి రూ.లు 51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 18002 వాహనములను కూడా స్వాధీనపరచుకోవడం జరిగిందని అన్నారు. నేరస్తులు తెలియని కేసులు 29858 (÷ఖఉక్ష) నమోదు చేసి రూ. లు 67.13 కోట్ల విలువ కలిగిన టేకు మరియు మారు జాతి కలపను స్వాధీనపర్చుకొని జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిదంగా అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రజల భాగస్వామ్యముతో ఎన్నో పథకాలను మరియు చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 174 బేస్ క్యాంపులు, 62 చెక్ పోస్టులను ఏర్పాటు- చేయడము జరిగినదని పేర్కొన్నారు. అడవి సరిహద్దుల నిర్వహణకు పశువులు అడవిలో చొరబడకుండా నియంత్రించే కాలువలు నిర్మించడం, సాయుధ పోలీసు దళాలు కలప అక్రమ రవాణా అరికట్టడానికి తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు.

## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

మొదటిపేజీ తరువాయి

కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

మొదటిపేజీ తరువాయి

రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్లో కిలో చొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

మొదటిపేజీ తరువాయి

ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు-, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

మొదటిపేజీ తరువాయి

శాతం కంటే ఎక్కువ సీట్లు బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్రావు కోరారు.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

మొదటిపేజీ తరువాయి

రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించ కుండా పెండింగ్లో పెడితే... ఆటోమెటిక్గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరపు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహ బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈఅంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈఅంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపైఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## జూబ్లీహిల్స్ పోటీలో లేను

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే క్వార్టర్స్లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం చాలా ముఖ్యమని దానం నాగేందర్ అన్నారు. అక్కడి నుంచి పోటీ చేయనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. అవన్నీ ఊహాగానాలేనని స్పష్టం చేశారు. టికెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపుకోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

మొదటిపేజీ తరువాయి


సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతిచేత భారతరాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్కు మహారాష్ట్ర గవర్నర్గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్భవన్లో సత్కారం అందుకున్నారు. గవర్నర్గా ఇక్కడ కొనసాగిన 13నెలలుప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్రెడ్డి రాధాకృష్ణన్ను కలిసి అభినందించారు.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. సర్కారు కొలువు కోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్ధానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# జీజీహెచ్‌లో ప్రిన్సిపాల్ పెత్తనం కలకలం



10/9/2025,
Ramagundam


To
The Medical Superintendent,
GGH Ramagundam.

Sub: Request to solve our problems facing by faculty of GGH Ramagundam.

Through proper channel


Respected Sir,

* To remove attendance register in the Superintendent's office as "face biometry" is already implemented.
* To maintain department attendance register by HOD of the respective dept & submit it by 20th of every month.
* Intercom facility to be provide at all major work stations.
* To enter SR and Assistant professor's details in EMD duty register not only Assistant Professors.
* We request administrator not to humiliate (or) criticize (or) blackmail faculty esp. Assistant professors in front of the public (or) patients (or) medical students or staff
* We request the administration to recognise the efforts of all the departments equally and to solve their problems without any discrimination.
* We request the administration to create a dedicated



channel of communication to reach the administration round the clock so that we can effectively convey our concerns when we need the most.

* We request the administration to allow all the departments to follow the heirarchy in discharging all our responsibilities towards patient care for effective treatment and better results.
* We request you to recruit faculty and SR's as soon as possible to unburden the existing faculty's load relating to patient care, teaching and administration. Also to mitigate the problem of attendance deficiency as per NMC requirements.
* Shortage of beds in departments to be dealt as soon as possible as the public and faculty are facing difficulty during this time of seasonal fever.
* We request a system to be placed so that all the equipment (medical and non-medical) are maintained and regular repairworks carried out by that system.



* To appoint faculty/SR on contract basis, which is being done by other GMC's in periphery to meet NMC requirements, Staff deficiencies.
* We want to bring to your kind notice that some of the regular Assistant Professors are not recieving regular salary increments on time.
* We urgently require drinking water facility in all the departments for doctors.
* We want to bring to your kind notice that we oppose interference of Respected Principal, SIMS Ramagundam in hospital administration which truely disrespects and challenges the efficiency of Respected Medical Superintendent and also causing inconvinience to faculty in discharging our duties.

Hence we request you to kindly consider our representation and provide support to our faculty

1) Copy to TGGDA Peddapalli
2) Copy to TGGDA - Karimnagar Unit
3) Copy to State TGGDA
4) Copy to DME, Telangana

From,
All faculty-DME
GGH Ramagundam

- ప్రిన్సిపాల్ ను అడ్డం పెట్టుకొని ఓ ప్రైవేట్ వ్యక్తి మితిమీరిపోతున్న ఆగడాలు..
- ఉద్యోగాల కుంభకోణంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు...
- కిందిస్థాయి మీద తీసుకునే చర్యలు పై అధికారులకు వర్తించవా....
- అధికారులు మౌనం వెనక అంతర్గత రాజకీయాలు...?

గోదావరిఖని(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ వ్యవహారం కలకలం రేపుతోంది. ఆస్పత్రి పరిపాలనా విభాగంలో అనవసర జోక్యం, పెత్తనం మితిమీరిందంటూ సుమారు 33 మంది ఫ్యాకల్టీ వైద్యులు బహిరంగంగా తిరగబడ్డారు. బుధవారం ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్కు నేరుగా వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను వివరించడం రామగుండం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

**సూపరింటెండెంట్ అధికారాన్ని కించపరుస్తున్న ప్రిన్సిపాల్..?**

ఫ్యాకల్టీ వైద్యులు సమర్పించిన వినతిపత్రంలో ప్రిన్సిపాల్ జోక్యం సూపరింటెండెంట్ పరిపాలనా అధికారాన్ని అగౌరవపరుస్తోందని పేర్కొన్నారు. ఆస్పత్రిలో రోజువారీ విధులు నిర్వర్తించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది, మెడికల్ స్టూడెంట్స్, రోగుల ఎదుట అసిస్టెంట్ ప్రొఫెసర్లను అవమానించడం, బహిరంగంగా అగౌరవపరచడం తామెప్పటికీ భరించబోమని స్పష్టం చేశారు.

**టీజీజీడీఏకు కూడా ఫిర్యాదు...**

ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకోలేదని ఫ్యాకల్టీ వైద్యులు స్పష్టం చేశారు. జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్‌తో పాటు తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజీజీడీఏ) జిల్లా, రాష్ట్ర యూనిట్లకూ, డీఎంఈకి కూడా ఫిర్యాదులు పంపించారు. దీంతో సమస్య తీవ్రత మరింత పెరిగింది.

**ముఖగుర్తింపు హాజరు ఉంటే రిజిస్టర్ ఎందుకు..?**

వైద్యులు వినతిపత్రంలో మరో ఆసక్తికరమైన అంశాన్ని ప్రస్తావించారు. ఇప్పటికే ఆస్పత్రిలో ముఖగుర్తింపు (%ఖీఙఎవ =వఎశీస్త్రఅటఅశీఅ%) హాజరు అమల్లో ఉన్నా.. అదనంగా అటెండెన్స్ రిజిష్టర్ నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. విభాగాధిపతులు (%ూణం%) స్వయంగా రిజిష్టర్ నింపి ప్రతీ నెల 20వ తేదీకి సమర్పించాలనే ఆదేశాలు అనవసరమని వాదించారు. రిజిష్టర్ విధానాన్ని రద్దు చేసి కేవలం డిజిటల్ హాజరునే పరిగణించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

**ఇతర డిమాండ్లు కూడా...**

ఇక ఆస్పత్రి ప్రధాన వర్క్‌స్టేషన్లలో ఇంటర్కాం టెలిఫోన్ సౌకర్యం కల్పించాలన్నదే కాకుండా, సీనియర్ రెసిడెంట్స్ (%ూ=%), అసిస్టెంట్ ప్రొఫెసర్ల వివరాలను ఈఎండీ డ్యూటీ రిజిష్టర్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**"బ్లాక్‌మెయిల్ చేసే పరిస్థితి వద్దు"...**

ప్రిన్సిపాల్ వ్యవహారం వలన తాము నిరంతరం ఒత్తిడికి గురవుతున్నామని వైద్యులు ఆరోపించారు. నిరసన వ్యక్తం చేసిన ఫ్యాకల్టీపై ప్రతీకార చర్యలు తీసుకుంటారేమో అన్న భయం వ్యక్తమవుతోందన్నారు. సమస్యల పరిష్కారంలో వివక్ష లేకుండా, అవమానాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

**జిల్లా వ్యాప్తంగా చర్చ....**

జీజీహెచ్‌లో ఫ్యాకల్టీ వైద్యులు, మెడికల్ సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మధ్య నెలకొన్న ఈ వివాదం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఒక వైపు ఫ్యాకల్టీ వైద్యులు న్యాయమైన డిమాండ్లు చేస్తున్నామని





వాదిస్తుండగా, మరోవైపు ప్రిన్సిపాల్ ఆధిక్యం పెరుగుతోందన్న విమర్శలు మిన్నంటుతున్నాయి.

**ఫలితం ఏంటి..?**

ఈ వివాదం మరింత ముదురుతుందా..? లేక ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరిస్తారా..? అన్న ప్రశ్న గోదావరిఖని ప్రజలతో పాటు వైద్య వర్గాల్లోనూ ఆసక్తి రేపుతోంది.

# చదువుకోడానికి వచ్చిన పిల్లల చేతిలో చీపుర్లు

## - ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో వెట్టి చాకిరీ...



గోదావరిఖని (ఆకాంక్ష) : ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటి? విద్యా హక్కు చట్టం ప్రకారం పిల్లలు పాఠశాలకు వస్తే వారికి కేవలం చదువే బోధించాలి. శుభ్రత కోసం ప్రత్యేక సిబ్బంది ఉండాలి. కానీ వాస్తవం మాత్రం పూర్తిగా భిన్నంగా మారింది. గోదావరిఖని గాంధీనగర్ లో ఉన్న ఓ ప్రభుత్వ పాఠశాలలో చోటు చేసుకున్న ఘటన విద్యా రంగం మీద ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తరగతి గదులను విద్యార్థులతో చీపుర్లతో ఊడిపించడం విమర్శలకు దారి తీస్తోంది. పాఠశాలలోని చిన్నారులు చేతిలో పుస్తకాల బదులు చీపుర్లు పట్టుకొని తరగతి గదులను శుభ్రం చేస్తూ కనిపించడం అక్కడికి వచ్చిన తల్లిదండ్రులను, స్థానికులను తీవ్రంగా కలవరపరిచింది. చదువుకోవడానికి పంపిన పిల్లలు శ్రమకారుల్లా మారడం చూసి తల్లిదండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

**విద్యార్థులు పనిమనుషులా...?**

ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి వచ్చిన చిన్నారులు పనిమనుషుల్లా శుభ్రం చేయించుకోవడం పాఠశాల సిబ్బంది ధోరణిని బహిర్గతం చేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, చట్టపరమైన నేరమని బాలల హక్కుల సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. విద్యార్థుల చేత మానసికంగా, శారీరకంగా శ్రమ చేయించడం వెట్టి చాకిరీ కిందికే వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**స్థానికుల ఆగ్రహం...**

"మా పిల్లలు చదువుకోవాలని పాఠశాలకు పంపిస్తే, గదులు ఊడమంటారా? ఉపాధ్యాయులే ఇలాగే ప్రవర్తిస్తే పిల్లలు చదువులో ఆసక్తి ఎలా పెంచుకుంటారు?" అంటూ తల్లిదండ్రులు మండిపడుతున్నారు. చదువు బోధించాల్సిన గురువులు చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకోవడం లాంటి చర్యలను తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు.

**విద్యా హక్కు చట్టం ఉల్లంఘన...**

2009లో అమల్లోకి వచ్చిన విద్యా హక్కు చట్టం ప్రకారం పిల్లలకు ఉచిత, తప్పనిసరి విద్యను కల్పించడం ప్రభుత్వ బాధ్యత. పాఠశాలలో శుభ్రత కోసం ప్రత్యేకంగా అట్టెండర్లు, అయాలు, మెనియల్ సిబ్బంది ఉండాలి. కానీ ఈ బాధ్యతలన్నీ విద్యార్థులపై మోపడం పూర్తిగా చట్ట విరుద్ధమని విద్యా నిపుణులు పేర్కొంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం...?**

లేఖమారెడ మండలంలోని ఈ ప్రభుత్వ పాఠశాలపై ఇప్పటికే పలు ఫిర్యాదులు ఉన్నాయని, అయినప్పటికీ విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నియమిత తనిఖీలు జరగకపోవడం, పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం కలగలిసి విద్యార్థులు ఇలాంటి ఇబ్బందులు పడుతున్నారని వారు మండిపడుతున్నారు.

**పిల్లల మనసులపై దెబ్బ...**

"చదువుకోవడానికి పాఠశాలకు వెళ్ళి శుభ్రం చేయాల్సి వస్తే పిల్లల్లో మానసిక వేదన పెరుగుతుంది. పాఠశాలపై ఆసక్తి కోల్పోతారు. ఇలా జరిగితే పాఠశాల మానేసే స్థితి వస్తుంది" అని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులను ఇలాంటి శ్రమలో బలవంతపెట్టడం వారి భవిష్యత్తుకు ప్రమాదకరమని వారు సూచిస్తున్నారు.

**తల్లిదండ్రుల డిమాండ్...**

ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు జరిపి, పాఠశాల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులను వెట్టి చాకిరీ చేయించుకోవడం వల్ల వారిపై మానసిక, శారీరక భారం పడుతుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అధికారులు కోరుతున్నారు.

**విద్యాశాఖ స్పందించాలి...**

ఈ ఘటన వెలుగులోకి రావడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సామాజిక సంస్థలు, గ్రామ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు. "చదువుకోడానికి వచ్చిన పిల్లలు చీపుర్లు పట్టుకోవాల్సిన పరిస్థితి రాకూడదు. ఇది విద్యా వ్యవస్థపై మచ్చ" అని వారు వ్యాఖ్యానించారు. విద్యార్థులపై వెట్టి చాకిరీ లాంటి ఘటనలు కొనసాగితే, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల నమ్మకం దెబ్బతింటుంది. విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. కాబట్టి అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా కట్టడి చేయాలి. విద్యార్థులు చదువుతోనే ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకోవడం సమాజం మొత్తం బాధ్యత ఉంటుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన గుణాత్మక విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

ఆసిఫాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 11 : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయా లతో కూడిన గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం అనుకోడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, గన్నారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లను సందర్శించి బోధన పద్ధతులను, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్చార్జి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ తరగతిగది కార్యకలాపాలు, ఫౌండేషనల్ లెటర్స్ అండ్ న్యూమరసి (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. తరగతి గదులలో బోధనా పద్ధతులను పరిశీలించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన ప్రక్రియ మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక పద్ధతులను అవలంబించాలని సూచించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.




# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి...

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**- మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు**



మంథని, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 11 : మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాలలో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్ధంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మి గారికి అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని అన్నారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ, మంథనిలో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాతగారు హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు మంచి నాయకత్వ లక్షణాలు, జీవితంలో ఒక మంచి లక్ష్యం కలిగి ఉండాలని అన్నారు. పిల్లలు అందరూ డాక్టర్లు, ఇంజనీర్ కలెక్టర్ వంటి పెద్ద స్థాయికి చేరుకోవాలని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో కలకలం

**- కుప్పకూలిన కలెక్టరేట్ పాత భవనం**

ఆదిలాబాద్(ఆకాంక్ష) : జిల్లా పరిపాలన హృదయం అయిన కలెక్టరేట్ భవనంలో అర్ధరాత్రి సన్నివేశం కలవరపరిచింది. దశాబ్దాల నాటి పాత నిర్మాణం ఒక్కసారిగా కుప్పకూలి అధికార యంత్రాంగంలో భయాందోళనలు రేపింది. భారీ శబ్దంతో రెండో అంతస్తు కూలిపోవడంతో క్షణాల్లోనే భవనం అంతా ధూళి మబ్బులో మునిగిపోయింది. అయితే అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఆ భాగంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

**భయంతో పరుగులు పెట్టిన సిబ్బంది...**

అర్ధరాత్రి గట్టిగా కూలిన శబ్దం వినిపించగానే సమీపంలో ఉన్న అధికారులు, సిబ్బంది ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురై పరుగులు తీశారు. తలుపులు, కిటికీలు బీటలు వారడంతో కలెక్టరేట్ అంతటా ఆందోళన వాతావరణం నెలకొంది. ఇప్పటికీ ఆ ప్రదేశంలో అడుగుపెట్టడానికి ఉద్యోగులు వెనుకంజ వేస్తున్నారు.

**నిజాంకాలం నాటి భవనంలోనే కార్యాలయం...**

ఆదిలాబాద్ కలెక్టరేట్ భవనం నిజాంకాలం నాటిదే. దశాబ్దాల నాటి ఈ భవనం బీటలు వారిపోతుండటంతో పలు సార్లు మరమ్మతులు చేపట్టినా పెద్దగా ఉపయోగం లేకపోయిందని సిబ్బంది చెబుతున్నారు. కొత్త భవనం అవసరమని అధికారులు గతంలో అనేకసార్లు ప్రతిపాదనలు పంపినా ఇప్పటివరకు ఫలితం కనిపించలేదని వర్గాలు తెలిపాయి.

**అధికారులు సంఘటనా స్థలానికి...**

కుప్పకూలిన ఘటన సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ సహా పలువురు అధికారులు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత విభాగాలకు తక్షణమే భవనం బలపరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.

**సిబ్బందిలో భయం...**

“మేము ప్రతిరోజూ ఈ భవనంలో పనిచేయాల్సి వస్తోంది. ఎప్పుడెప్పుడు పైకప్పు కూలిపోతుందోనని వణికిపోతున్నాం. వెంటనే కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి” అని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా పరిపాలన కేంద్రంగా ఉండే కలెక్టరేట్‌లో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం అధికార యంత్రాంగానికి ఒక హెచ్చరికలాంటిదిగా మారింది. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఏ క్షణమైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.






# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

**- విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు - కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**

హైదరాబాద్, (ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 11 : గొర్రెల పంపిణీ కుంభకోణం లో దర్యాప్తును ఈడీ అధి కారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్థక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు పేర్కొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- పర్మనెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేయాలి - బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య - బిఎంఎస్ ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట మహా ధర్నా**

మందమర్రి,(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబర్ 11 : సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన విద్యుత్ బొగ్గు బకాయిలు 42,739కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని, పర్మినెంట్ కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమల, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం బిఎంఎస్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ధర్నా లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కొరకు బిఎంఎస్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలలో భాగంగా జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేస్తూ, కార్మికులను, కాంట్రాక్ట్ కార్మికులను, ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల సింగరేణి సమస్యలను పరిష్కారం కొరకు పోరాట చేస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో వచ్చిన వాస్తవ లాభాల పైన 40 శాతం లాభాల వాటా వెంటనే చెల్లించేలా, తేదీని ప్రకటించి, పంపిణీ చేయాలన్నారు. కార్మిక సంఘాలకు దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ఆధారంగా నడుస్తున్న పద్ధతిని సింగరేణిలో సైతం అమలు చేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను చెల్లించాలన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని, పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికుల మెరుగైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ సంపదను తీయుడంలో కాలుష్యం పెరుగుతున్న క్రమంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి కార్మికులకు ప్రతి కార్మికునికి 250 గజాల భూమి, 50 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం అందిస్తూ సొంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ ఉన్న రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లను విడుదల చేసి నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కారంపూడి శ్రీనివాసరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చెట్టు వీరన్న, నాయకులు ఊరకొండ తిరుపతి, అచ్చ ప్రదీప్ కుమార్, మంద రజినీకాంత్, మల్యాల రాజమల్లు, సప్పిడి నరేష్, రవి సాగర్, పోతులూరి రాజేందర్, ఉగాది రాములు, శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు నల్ల సంగీత, వసంత, కమల, మంద నాగమణి, ఆరుముళ్ళ లక్ష్మి, వేల్పుల దేవమ్మ, పుల్యాల ధనలక్ష్మి, సోకాసి సత్తక్క, బొంతల రమాదేవి లు పాల్గొన్నారు.



# హసన్ బాధలో రైతులకు యూరియా లభ్యత , రాబోయే సరఫరాపై అవగాహన

రామచంద్రపురం,(ఆకాంక్ష న్యూస్) :- మండల పరిధిలోని హసన్ బాద లో సర్పంచ్ బుధవారం నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన "రైతు సేవా" కేంద్రంనందు రైతులకు సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి రామచంద్రపురం మండల రెవిన్యూ అధికారి మృత్యుంజయరావు, వ్యవసాయ అధికారి మణిదీప్ హాజరై రైతులకు యూరియా లభ్యత రాబోయే సరఫరాపై అవగాహన కల్పించారు. ఎం.ఆర్.ఓ మాట్లాడుతూ రైతులు యూరియా గురించి ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని,అవసరం మేరకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని,రబీ సీజన్లో కూడా రైతు సేవా కేంద్రంలో అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉంటుందని రైతులకు తెలియజేశారు. అనంతరం రైతుసేవా కేంద్రం వద్ద రైతులు మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉండూరు పి. ఏ.సి.ఎస్ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,వార్డు సభ్యులు పాండురంగారావు,వి.ఆర్.ఓ నరహరశెట్టి సత్తిబాబు, రైతులు,గ్రామ వ్యవసాయ సహకారిణి గీతాశ్రీ,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నెహ్రూ యువ కేద్ర ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థలకు స్పోర్ట్స్ కిట్ మెటీరియల్ పంపిణీ

ఒంగోలు,(ఆకాంక్ష న్యూస్) : ఒంగోలు లోని వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో స్వచ్ఛంద సంస్థల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ మహీధర్ రెడ్డి మాట్లాడుతూ యూత్ గ్రూపుల ఏర్పాటు చేసుకొని స్వచ్ఛంద సంస్థల సహకారంతో యువత అనేక రంగంలో ముందుకు వెళ్ళొచ్చని అన్నారు. ముఖ్య అతిథి వేదిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ సిద్ధాంబి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, చేయబోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలకు స్పోర్ట్స్ కిడ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమల - తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి

## ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే టీటీడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ



తిరుమల,(ఆకాంక్ష న్యూస్) : తిరుమల - తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్యామలరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సీనియర్ ఐఏఎస్ అనిల్ కుమార్ సింఘాల్ మళ్లీ ఈవోగానియమితులయ్యారు. గతంలో మూడున్న రేళ్ల పాటు ఈయన టీటీడీ ఈవోగా సమర్థవంతంగా పనిచేశారు. ఆయనను తిరుమలలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వకంగా కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏపీ అభివృద్ధి బిజెపి పార్టీ తోనే సాధ్యం

## - తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ - కంతేటి, బ్రహ్మయ్య



తాడికొండ. (ఆకాంక్ష న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం అని భారతీయ జనతా పార్టీ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య తెలియజేశారు, అసెంబ్లీ జిఎస్టి నూతన సంస్కరణల వలన రైతులు, విద్యార్థులు, మహిళలకు ఎం ఎస్ ఎం ఈ మరియు సాధారణ ప్రజలకు మేలు జరిగే విధంగా జీఎస్టీ సంస్కరణలు రూపొందించిన కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్ర ప్రజలు అండగా నిలిచి దేశంలో మరియు మన రాష్ట్రములో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని ఆదరించాలని భారతీయ జనతా పార్టీ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అంతటి బ్రహ్మయ్య తెలియజేశారు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం భర్త మరణించిన వితంతువులకు కుటుంబ ప్రయోజనం కింద బాధిత కుటుంబానికి 20వేల రూపాయలు ప్రయోజనం అందించే విధంగా జాతీయ కుటుంబ ప్రయోజనా పథకం (ఎన్ ఎఫ్ బి ఎఫ్)రూపొందించింది, ఈ పథకము పూర్తిగా కేంద్ర ప్రభుత్వం మొత్తం భరిస్తుంది, కుటుంబ యజమాని ఆదరణ కోల్పోయిన 60 సంవత్సరముల లోపు వితంతువులకు ఈ పథకం వర్తిస్తుందని గుర్తు చేశారు, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబాన్ని పోషించే మహిళకు ఈ పథకము వర్తిస్తుంది. 12.04.2017 సంవత్సరము తరువాత చనిపోయిన వారు ఈ పథకమునకు అర్హులు ఈ యొక్క పథకాన్ని అర్హులైన వారు ఉపయోగించుకొనవలసినదిగా తెలియపరిచినారు, 2026వ సంవత్సరం జనవరిలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తప్పనిసరిగా భారతీయ జనతా పార్టీని ఆదరించాలని బిజెపి పార్టీ అన్ని విధాలుగా నియోజకవర్గాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని ఆయన ఆశ భావాన్ని వ్యక్తపరిచారు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనుల్లో పురోగతి చూపాలి

## - నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

## - జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



ఒంగోలు,(ఆకాంక్ష న్యూస్): ఒంగోలు డ్వామా అధి కారులను ఆదేశించారు. బుధవారం ముండ్లమూరు మండలం, సింగన్న పాలెం గ్రామ పంచాయితీలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతలను కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత లబ్దిదారులు కందిమళ్ళ రాంబాబు తో మాట్లాడి వివారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, సంబంధిత పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించనందున వారు పారిశుధ్య విధులు నిర్వర్తించడం లేదని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, సింగన్నపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని తుర్లపాటి వెంకటేశ్వర్లు కు చెంది వరి పొలాన్ని సందర్శించి రైతుతో మాట్లాడటం జరిగింది. కలెక్టర్ వెంట జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , దర్శి నియోజక వర్గ ప్రత్యేక అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్, డిపిఓ వెంకటేశ్వర రావు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదానం ట్రస్టుకు 10,10,106/రూపాయలు చెక్కు విరాళం

## - తలారి అనంత శ్రీనివాస్ దంపతులు



తిరుమల, జగంపేట,(ఆకాంక్ష న్యూస్): గోకవరం మండలం వెదురుపాక మాజీ సర్పంచ్, తంటికొండ దేవస్థానం బోర్డు మెంబర్ బొట్టా రామకృష్ణ సోదరుడు రాజమండ్రి వాస్తవ్యులు తలారి అనంత శ్రీనివాస్, తార దంపతులు కుమార్తె హసిత శ్రీ ఐశ్వర్యపేరుమీదుగా 10,10, 106/ - అక్షరాల పది లక్షల పది వేల నూట ఆరు రూపాయలు చెక్కును టీటీడీ అన్నదానం ట్రస్ట్ కు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బి ఆర్ నాయుడుకి అందజేశారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తలారి అనంత శ్రీనివాస్ కుటుంబం, బొట్ట రామకృష్ణ, శివలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఈనెల 13వ తారీకు జరుగు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం సద్వినియోగించుకోండి

## - జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు

నందిగామ,(ఆకాంక్ష న్యూస్) : రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు, కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ జడ్జి జి గోపి పర్యవేక్షణలో ఎన్టీఆర్ జిల్లా. నందిగామ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ది: 13 తేదీన ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి మరియు నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పి. శ్రీనివాసరావు తెలిపారు ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్ కేసుల్లో రాజీ పడదగిన కేసులు, సివిల్ మరియు వాహన ప్రమాద బీమా కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వివిధ కేసుల్లో కక్షిదారులు వారి న్యాయవాదులను సంప్రదించి సత్వరం రాజీ చేసుకోవలసినదిగా నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి, నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పి. శ్రీనివాసరావు కోరినారు.

# చెరువుగట్టు దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రులకు అంకురార్పణ



జగ్గంపేట,(ఆకాంక్ష న్యూస్) : స్థానిక పద్మనాభ నగర్ లోని చెరువుగట్టుపై వెలసిన కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రుల మహోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించి పందిరి రాటా ఏర్పాటు చేశారు. అనంతరం జగ్గంపేట శెట్టి బలిజి కాలనీలో గల స్మశాన వాటికి బోరు, షెడ్డు, మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, జగ్గంపేట పట్టణ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరు,(ఆకాంక్ష న్యూస్) :గుంటూరు జిల్లా, పొన్నూరు గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం పొన్నూరు మండల ఇన్చార్జి ఎంపీడీవో మల్లికార్జున రావుకు గ్రామసచివాలయ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ 15 రోజుల ముందస్తు నోటీసు అందించారు.గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని, నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని ప్రమోషన్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని నోటీసులో కోరారు..

# రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం

## -నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి



(ఆకాంక్ష న్యూస్),సెప్టెంబరు 11: అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకైవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. స్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేయాల్సి వస్తే.. సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్ లో కూడా కార్డులో మార్పులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను మీ ఫోన్ లో స్కాన్ చేసి, అక్కడ మీకు కలిగిన ఇబ్బందిని తెలియచేయవచ్చన్నారు. నవంబర్ 1 వ తేదీ నుంచి నామినల్ ఫీజు రూ. 35 చెల్లిస్తే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులోఇంటికి పంపిస్తున్నామన్నారు. అక్టోబర్ 31 వరకు మాత్రం ఉచితంగా నిర్ధేశించిన ప్రాంతాల్లో ఈ స్మార్ట్ కార్డులు అందిస్తామన్నారు. మూడు నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే రేషన్ కార్డు రద్దు అవుతుందని కాని ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే... మళ్లీ రేషన్ కార్డు యాక్టివేట్ అవుతుందన్నారు. 890 కార్డులు రద్దుకు సంబంధించి మాకు దరఖాస్తులు వచ్చాయని, స్థానిక తహశీల్దారు దీనిపై పరిశీలన చేసిన తర్వాత అర్హత ఉంటే మళ్లీ కార్డులు పునరుద్దరిస్తామన్నారు. రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతి నెలా రేషన్ ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ మూడో విడతలో ఉన్నామన్నారు. 97.59 లక్షల మందికి తొలి విడతలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. రైస్ కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ నుంచి 14.5 కేజీల సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మొదటి, రెండో విడతకు మనకు కొత్తగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్ లు పెరిగాయన్నారు. స్మార్ట్ కార్డులో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే వారి వివరాలు వస్తాయన్నారు. వైట్ కార్డు ఉన్న అందరికీ ప్రభుత్వం అమలు చేసే పథకాలు స్మార్ట్ రేషన్ కార్డుకు కూడా వర్తిస్తాయన్నారు. సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేసిన విధంగా పనిచేస్తున్నామన్నారు.

# సృజనాత్మక ఆలోచనే విజయానికి సోపానం





(ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్ 11(గుడివాడ):మూస పద్ధతిలో కాకుండా సృజనాత్మకంగా ఆలోచన చేయటం వలన విషయావగాహనను పెంపొందించుకోవచ్చని ఎ.జె.కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఎస్. ఎన్ శాస్త్రి పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో గురువారం 11 వ తేదీన సృజనాత్మక ఆలోచన ధోరణులు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ డి.ఎన్.ఎన్. శాస్త్రి విద్యార్థులను ఆలోచింపచేస్తూ పోటీపరీక్షలలో వివిధ టెక్నిక్ లను ఉపయోగించి విజయాలను సాధించవచ్చని పేర్కొన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు బాషా వైకుంఠపాళి ఆట ఆడుతూ బాషాఅంశాలను సులభంగా నేర్చుకోవచ్చని విద్యార్థులను ఆడిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. జె. ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బి ఎస్.ఎస్ పద్మజ, అధ్యాపకులు సి.హెచ్ ప్రకాష్, డాక్టర్ డి ఎస్ ప్రత్యూష వి.సువర్ణ లక్ష్మి, ఎ. సునీత, ఎన్. నాగలక్ష్మి,ఎ. సుకీల,వి. గోపి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ది రాజకీయ రాబందుల జాతి : గన్నే ప్రసాద్ (అన్నా)




(ఆకాంక్ష న్యూస్) సెప్టెంబరు 11 విజయవాడ :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై జగన్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్( అన్నా) తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ,తండ్రి మరణాన్ని రాజకీయ ప్రయోజనంగా వాడుకుని, బాబాయ్ హత్యతో అధికారంలోకి వచ్చి, ఆస్తుల కోసం తల్లి - చెల్లిని కోర్టుల్లోకి లాగింది జగన్ నని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తూ, ప్రజల అభిమానం సంపాదిస్తుందని నిన్న అనంతపురంలో జరిగిన విజయోత్సవ సభకు రాయలసీమ ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో, దాన్ని తట్టుకోలేని జగన్ తన "జె గ్యాంగ్" పేటియం కార్మికులతో సోషల్ మీడియాలో నిత్యం ఫేక్ ప్రచారాలు చేస్తూ ఉన్నాడని తన పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానానికి చేరింది. ధాన్యం డబ్బులు ఎగవేత, పంట నష్టం పరిహారం దోపిడి, రైతు ఇన్సూరెన్స్ మోసాలు %-% ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయి. తన పులకేసి పాలనతో వ్యవసాయాన్ని, రైతాంగాన్ని నాశనం చేసిన వాడికి నేడు రైతులపై చూపుతున్న కపట ప్రేమ విడ్డూరంగా ఉందని ప్రజలు జగన్ నీచ మనస్తత్వం, ఫ్యాక్షన్ రాజకీయాలు, అప్రజాస్వామిక విధానాలను గుర్తించి ప్రజాస్వామ్యబద్ధంగా అతనిని మట్టుబెట్టారని. అహంకారంతో, రౌడీ మనస్తత్వంతో తండ్రి వయసున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై "చావాలి" అంటూ చేసిన వ్యాఖ్యలను, బలహీన వర్గాల నేత మంత్రి అచ్చెన్నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను జగన్ వెంటనే ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని గన్నె ప్రసాద్( అన్నా )డిమాండ్ చేసారు.

# తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు విలేకరుల సమావేశం



తిరువూరు:సెప్టెంబర్ 11 (ఆకాంక్ష న్యూస్) : తిరువూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రతిసారి అన్ని ప్రాంతాల్లో అన్ని రంగాల్లో అంతకుముందు జరిగిన అభివృద్ధి కన్నా ఎంతో ఎక్కువ అభివృద్ధి జరిగినా మళ్లీ ఎన్నికలు వచ్చేనాటికి ఆభివృద్ధి చెప్పుకోలేకపోవటం వల్ల ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి అగాధంలో ఉందన్న విషయం వైసిపి వాళ్ళు కూడా ఒప్పుకున్నారు. మరి ఆర్థికంగా అగాధంలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని మళ్లీ ఈ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రం చేస్తాను అని సియం చంద్రబాబు నాయుడు ప్రజల దగ్గరికి వెళ్లాడు.రాష్ట్రాన్ని అరాచక పాలన నుండి అలాగే ఆర్థిక అగాధ నుండి కాపాడతామని చెప్పి ప్రజల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఈ 15 నెలలుగా చంద్రబాబునాయుడు నాయకత్వం లోని ప్రభుత్వం నిరంతరం చేసిన శ్రమ ఫలితంగా ఆర్థిక సంవత్సరం 2025 26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాలు అంటారు. మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఒక ఆర్థిక వ్యవస్థ ఎలా పడేసిందో ప్రతి మూడు నెలలకు ఒకసారి మదింపు చేస్తారు ఆర్థిక సంవత్సరం లో జాతీయ స్థాయిలో అంటే భారతదేశ ఆర్థిక వ్యవస్థ 8.8% వృద్ధిని రికార్డు చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 10.5% ఆర్థిక అభివృద్ధిని నమోదు చేసింది. ఇలాగే జాతీయ సగటును అధిగమించి డబల్ డిజిట్ గ్రోత్ సాధించిన రాష్ట్రాన్ని ఆ తర్వాత ఐదు సంవత్సరాలు పాలించిన జగన్మోహన్ రెడ్డి శ్రీలంక పక్క పెట్టాలని చూసాడు.చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడుతూ సింగపూర్ పక్కన పెట్టాలంటారు అమెరికా పక్కన పెట్టాలంటారు.రాబోయే ఎన్నికల్లో జగన్ కు 11 కన్నా తక్కువ సీట్లతో ఈసారి పులివెందులలో కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రజలు బుద్ధి చెబుతారని జగన్మోహన్ రెడ్డి కి తెలియజేస్తున్నారు.





# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్

(ఆకాంక్ష న్యూస్)సెప్టెంబర్ 11 విజయవాడ :నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురువారం ఉదయం గుణదల లో ఉన్న సెయింట్.జాన్స్ హై స్కూల్ మరియు బెంజ్ సర్కిల్, పడమట రోడ్ లో ఉన్న ఎస్.కె. ఫెయిర్స్ అండ్ ఫెస్టివల్స్ ఎగ్జిబిషన్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూల్ ఉల్లిపాయ కూరల రుచి, సువాసన అదరహో అంటూ రైతుల పక్షాన కలెక్టర్ నాగరాణి భరోస



(ఆకాంక్ష న్యూస్)పశ్చిమ గోదావరి, సెప్టెంబర్ 11: తాడేపల్లిగూడెం ఉల్లిపాయ మార్కెట్లో కర్నూల్ ఉల్లిపాయలతో చేసిన కూర రుచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా రైతులు, హమాలీలు, వ్యాపారులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని విభిన్న ఉల్లిపాయ వంటకాలను ఆస్వాదించారు. "ఈ ఉల్లిపాయలు వినియోగించిన అన్ని వంటకాలు రుచికరంగా ఉన్నాయి" అని ప్రశంసిస్తూ, కర్నూల్ ఉల్లిపాయలకు మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. తొలుత కలెక్టర్ నాగరాణి మార్కెట్ యార్డులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు%-%కమిషన్ ఏజెంట్లు రైతుల వద్ద నుంచే నేరుగా కొనుగోళ్లు పెంచాలని, వారికి తగిన ధర అందేలా చర్యలు తీసుకోవాలని గట్టి ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమంపై జిల్లా పరిపాలన నిఘా ఉంచుతుందని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ నాగరాణి ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు రైతులకు ధైర్యం కలిగించగా, మరోవైపు కర్నూల్ ఉల్లిపాయలకు ప్రోత్సాహక వాతావరణం సృష్టించారు.

# ఆరోగ్యం




## ఆ మాంసం ఎక్కువ తింటే డయాబెటిస్ ముప్పు!

ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. డయాబెటిస్ మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారిలా తయారైంది. ప్రస్తుత మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం అంటే అనేక కారణాలు మనలను డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. అసలు డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ఎటువంటి కారణాలతో డయాబెటిస్ వస్తుంది అంటే. డయాబెటిస్ రావటానికి ఈ ఆహారం కారణం డయాబెటిస్ రావడానికి మనం తీసుకునే ఆహారం కూడా కారణమని అనేక అధ్యయనాలు తెలిపాయి. చాలామంది మాంసాహారాన్ని ఇష్టంగా తింటారు. రెడ్ మీట్ ను, ప్రాసెస్ చేసిన మీట్ ను తరచూ తినేవారు ఉన్నారు. అటువంటివారు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు డయాబెటిస్ ఏ ఆహారం తినేవారికి ఎక్కువ వస్తుందని 20 దేశాలలో 31 అధ్యయనాలు చేశారు. రెడ్ మీట్ తినేవారిలో ఎక్కువ డయాబెటిస్ రిస్క్ ఆ అధ్యయనాలలో ప్రతిరోజు ప్రాసెస్ చేసిన రెడ్ మీట్ తినేవాళ్ళల్లో డయాబెటిస్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మొత్తం 19.7 లక్షల మంది పైన డయాబెటిస్ పరీక్షలు నిర్వహించిన వారు ఈ పరిశోధనలో ప్రతిరోజు 50 గ్రాముల ప్రాసెస్ చేసిన మీట్ తీసుకున్న వారిలో 15% డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేల్చారు. అధ్యయనం తేల్చిందిదే ఇక ప్రతిరోజు 100 గ్రాముల ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం తిన్న వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో 10 శాతం పెరుగుతుందని తేల్చారు. ఇక అలాగే 100 గ్రాముల పౌల్ట్రీ మాంసం తినే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో ఎనిమిది శాతం పెరిగిందని అధ్యయనంలో వెల్లడైంది. డయాబెటిస్ రాకుండా ఉండాలంటే ప్రాసెస్ చేస్తున్న రెడ్ మీట్ ను తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఈ మాంసం తినొద్దు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని 62% పెంచుతుందని అధ్యయనాలలో వెల్లడైనట్టుగా పేర్కొన్నారు. కనుక మాంసం ప్రియులు టైప్ టు డయాబెటిస్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసాన్ని తినకుండా ఉంటేనే మంచిది.

## చికెన్ సుక్కా..






నాన్ వెజ్ లో అనేక రకాలు ఉంటాయి. చికెన్ తో రకరకాల వంటకాలు తయారుచేస్తుంటారు. అలాంటివాటిల్లో చికెన్ సుక్కా ఒకటి. చికెన్ సుక్కా ఒక్కసారి తిన్నారంటే మళ్లీ మళ్లీ తినాలని నాలుక పీకేస్తుంటది. అంత రుచికరంగా ఉంటుంది. చికెన్ సుక్కాను రెస్టారెంట్లలలో తినాలంటే భారీగా ఖర్చుపెట్టాల్సిందే. అయితే దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇంట్లోనే చికెన్ సుక్కా తయారీకి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

**చికెన్ సుక్కా తయారీకి కావలసిన పదార్థాలు చికెన్: 1 కిలో (చిన్న ముక్కలుగా కోసినవి) ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 4 (సన్నగా తరిగినవి) అల్లం వెల్లుల్లి పేస్ట్: 2 టేబుల్ స్పూన్లు కారం: 2 టేబుల్ స్పూన్లు పసుపు: 1/2 టీస్పూన్ ధనియాల పొడి: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి: 1/2 టీస్పూన్ గరం మసాలా: 1/2 టీస్పూన్ కరివేపాకు: కొద్దిగా కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది) నూనె: 3 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా.**

**చికెన్ సుక్కా తయారీ విధానం -మొదటగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి, పక్కన పెట్టుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ పోసి వేడి చేయాలి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. -తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. -ఇప్పుడు అందులో చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. -తర్వాత అందులో కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు వేసి బాగా కలపి మూత పెట్టి 10 నిమిషాలు ఉడికించాలి. -తర్వాత మూత తీసి చికెన్ ముక్కలు మెత్తబడే వరకు ఉడికించాలి. -తర్వాత అందులో కరివేపాకు, కొత్తిమీర వేసి కలపాలి.**

**-ఆయిల్ పైకి తేలే వరకు ఉడికించాలి. అంతే చికెన్ సుక్కా రెడీ. చికెన్ ముక్కలు బాగా వేగితే, సుక్కా మరింత రుచిగా ఉంటుంది. రుచి కోసం, కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. అన్నం, చపాతీ, రోటీతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. -నాటుకోడితో చేస్తే ఇంకా రుచిగా ఉంటుంది. కాజు, బాదం వంటి డ్రై ఫ్రూట్స్,కొబ్బరి తురుము వేసి కూడా చేయవచ్చు. పెరుగు వేసి కూడా చేయవచ్చు.**

## కోడిగుడ్డు ఎల్లిపాయ కారం



కోడిగుడ్డు ఎల్లిపాయ కారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చాలా ప్రసిద్ధి చెందిన వంటకం. కోడిగుడ్డు ఎల్లిపాయ కారంను అన్నం, చపాతీ, రోటీతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టపడే వంటకం. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ వంటకంలో ఉపయోగించే మసాలాలు జీర్ణక్రియను మెరుగుపరచుతుంది. కోడిగుడ్డు ఎల్లిపాయ కారం తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోడానికి కవాలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

కోడిగుడ్డు ఎల్లిపాయ కారం తయారీకి కావలసిన పదార్థాలు కోడిగుడ్లు: 6 ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి) వెల్లుల్లి రెబ్బలు: 10-12 ఎండుమిర్చి: 8-10 కారం: 2 టేబుల్ స్పూన్లు పసుపు: 1/2 టీస్పూన్ జీలకర్ర: 1 టీస్పూన్ ఆవాలు: 1/2 టీస్పూన్ నూనె: 3 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా కరివేపాకు: కొద్దిగా కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది)

తయారీ విధానం -కోడ్డిగుడ్డు ఎల్లిపాయ కారం తయారుచేయడానికి మొదటగా మొదటగా కోడిగుడ్లను ఉడికించి చల్లారాక పొట్టు తీసి, వాటిని పెద్ద ముక్కలుగా కోయాలి. -వెల్లుల్లి కారం కోసం, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి, కారం, జీలకర్ర, ఉప్పు వేసి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి.తర్వాత -స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ వేడి చేయాలి. ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేయించాలి. కొద్దిసేపటి తర్వాత తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.-తర్వాత అందులో పసుపు వేసి కలపాలి. -రుబ్బిన వెల్లుల్లి కారం వేసి నూనె పైకి తేలే వరకు వేయించాలి. -కోడిగుడ్డు ముక్కలు వేసి, మసాలా బాగా పట్టేలా కలపాలి. -తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి, రెండు నిమిషాలు ఉడికించ కొత్తిమీరతో గార్నిష్ చేస్తే కోడిగుడ్డు ఎల్లిపాయ కారం రెడీ.

## అయిదు నిమిషాల్లో సూపర్ టేస్టీ ఎగ్ బుర్జీ..



గుడ్డుతో నానా రకాల రెసిపీస్ చేస్తుంటారు. కేవలం బ్యాచిలర్స్ మాత్రమే కాదు, ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులందరూ కలిసి తినే వంటకాల్లో గుడ్డు రెసిపీస్ కూడా ఒకటి. గుడ్డుతో చేసుకుని తినే రెసిపిల్లో ఎగ్ బుర్జీ కూడా ఒకటి. ఇది తినడానికి చాలా రుచికరంగా ఉంటుంది. చేసుకోవడం కూడా చాలా సులభం. కేవలం సులభమైన పద్ధతిలో అయిదే అయిదు నిమిషాల్లో దీనిని చేసుకోవచ్చు. కానీ ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఎగ్ బుర్జీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**ఎగ్ బుర్జీ తయారీకి కావాల్సిన పదార్థాలు**

కోడిగుడ్లు: 2-3 ఉల్లిపాయ: 1 (చిన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 1-2 (సన్నగా తరిగినవి) నూనె: 2 టేబుల్ స్పూన్లు పసుపు: చిటికెడు కారం: రుచికి తగినంత ఉప్పు: రుచికి తగినంత కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది)

తయారుచేసే విధానం: ముందుగా ఒక గిన్నెలో గుడ్లను పగలగొట్టి, అందులో ఉప్పు, పసుపు, కారం వేసి బాగా కలపాలి. స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేయాలి. నూనె వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత కలిపి పెట్టుకున్న గుడ్డు మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. గుడ్డు బాగా ఉడికి, పొడిపొడిగా అయ్యేవరకు కలుపుతూ వేయించాలి. చివరగా కొత్తిమీర వేసి కలపాలి. అంతే వేడి వేడి ఎగ్ బుర్జీ రెడీ.

## ఇలాంటి అన్నం తింటే అసలు అన్నం మర్చిపోతారు




ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందికి వంట చేసుకునే సమయం కూడా ఉండడం లేదు. అలాగే చాలా మంది బ్యాచ్‌లర్స్‌కు కూడా వంట చేసుకోవడం రాకపోవడం వలన, ఎక్కువగా బయటి ఫుడ్స్‌కు అలవాటు పడిపోతున్నారు. అయితే ఈ స్టోరీలో కేవలం అయిదు నిమిషాల్లో ఇంట్లో ఎలాంటి కూరగాయలు లేకపోయినా.. సులభంగా కారం అన్నం చేసుకోవచ్చు. ఈ కారం అన్నం ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**కారం అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు :** ఉడికించిన అన్నం: 2 కప్పులు ఉల్లిపాయ: 1 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 2 (సన్నగా తరిగినవి) కారం: 1-2 టీస్పూన్లు (రుచికి తగినంత) పసుపు: అర టీస్పూన్ ఆవాలు: 1 టీస్పూన్ జీలకర్ర: అర టీస్పూన్ శనగపప్పు: 1 టీస్పూన్ మినపప్పు: 1 టీస్పూన్ కరివేపాకు: 2 రెబ్బలు నూనె: 2 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి తగినంత

**తయారుచేయు విధానం:** ముందుగా స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేయాలి. అందులో ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి ఉల్లిపాయలు బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి. అనంతరం పసుపు, కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. ఇప్పుడు అందులో ఉడికించిన అన్నం వేసి బాగా కలపాలి. 2-3 నిమిషాలు వేడి చేసి దించేయాలి. అంతే, కారం అన్నం రెడీ.

# సినిమా న్యూస్



## పేరు మార్చుకున్న లిటిల్ హార్ట్స్ బ్యూటీ.. కొత్తగా ఉందే!



గాయనిగా కెరియర్ మొదలుపెట్టి అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా మారిన శివాని నాగారం గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' సినిమాతోనే వెలుగులోకి వచ్చిన ఈమె ఈ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ భారీగా పెరిగిపోయారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఒక్క సినిమా విజయం సాధించడంతో ఈమె పేరు మార్చుకున్నట్లు సమాచారం. మరి శివాని నాగారం పెట్టుకున్న కొత్త పేరు ఏంటి ? ఎందుకు తన పేరును మార్చుకుంది? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. సాధారణంగా ఏ రంగంలో అయినా సరే వ్యక్తులు అదృష్టం కోసం తమ పేర్లను మార్చుకోవడం లేదా తమ పేరులోని అక్షరాలను మార్చుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే లిటిల్ హార్ట్స్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శివాని కూడా తన పేరును మార్చుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. దీంతో ఈ విషయం కాస్త ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్ గా మారిపోయింది. అసలు విషయంలోకి వెళ్తే.. సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మ.. లిటిల్ హార్ట్స్ తో సంచలన విజయం అందుకుంది. కేవలం రూ.2కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ.20 కోట్లకు పైగా వసూలు చేసింది. థియేటర్లలోకి వచ్చి వారం కూడా కాలేదు అప్పుడే సంచలనం సృష్టిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మౌళి సరసన హీరోయిన్ గా శివానీ కాత్యాయని ఆకుల పాత్ర పోషించి.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో అందర్నీ అలరించడమే కాకుండా ఈమె పోషించిన ఈ పాత్ర కూడా ఈమెకు మంచి పేరు తీసుకు వచ్చింది. పైగా ఈ సినిమాలో ఈమె పేరు మీద ఉన్న రెండు పాటలు కూడా భారీ ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్నాయి. దీంతో ఈ పాత్ర ఈమె పై శాశ్వత ముద్ర వేసిందని చెప్పవచ్చు. అందుకే కాత్యాయని పాత్రకు వచ్చిన స్పందనను చూసి శివాని తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్ ను శివాని నుండి కాత్యాయని ఆకులగా మార్చుకుంది. ప్రస్తుతం ఈ పేరు తనకు ఇష్టమైన పేరుగా మారిపోయింది అని..ఈ పాత్ర పై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపింది.

## గృహ హింస కేసు - హన్సిక పిటిషన్ ను కొట్టేసిన ముంబై హైకోర్టు



నటి హన్సికకు ముంబై హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గృహహింస కేసుకు సంబంధించి ఆమె దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను కోర్టు కొట్టివేసింది. తనకు దూరమైన వ్యక్తి దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలని కోరుతూ హన్సిక మోత్వానీ పిటిషన్ ను దాఖలు చేయగా బాంబే హైకోర్టు కొట్టివేసిన తర్వాత ఆమె కొత్త చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ, బుల్లితెర నటి ముస్కాన్ నాన్సీ జేమ్స్ ను 2021లో పెళ్లి చేసుకున్నారు. పెళ్లైనప్పటి నుంచే వారి జీవితం ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఒక సంవత్సరం తర్వాత ఇద్దరూ విడివిడిగా జీవించడం మొదలుపెట్టారు. కాగా గతేడాది డిసెంబర్ లో నాన్సీ.. హన్సిక మరియు ఆమె తల్లిపై గృహ హింస చట్టం కింద వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. నాన్సీ పెట్టిన ఎఫ్ఐఆర్ లో 498%ూ% (కట్నం సంబంధిత క్రూరత్వం), 323 (స్వచ్ఛందంగా బాధ కలిగించడం), 352 (క్రిమినల్ బెదిరింపు మరియు శాంతికి భంగం కలిగించే ఉద్దేశ్యంతో ఉద్దేశపూర్వకంగా అవమానించడం) సెక్షన్లు ఉన్నాయి. గృహ హింస కారణంగానే తాను బెల్స్ పాల్సీ బారిన పడ్డానని తన ఫిర్యాదులో పేర్కొన్న నాన్సీ, తన అత్తమామల నుంచి భారీగా డబ్బును డిమాండ్ చేశారు. ప్రశాంత్ తో పెళ్లయ్యాక హన్సిక మరియు అతని తల్లి జ్యోతి అనవసరంగా జోక్యం చేసుకోవడం వల్లే తమ మధ్య వైవాహిక విభేదాలకు దారి తీసిందని నాన్సీ ఫిర్యాదు చేశారు. మోత్వానీలు తన ఫ్లాట్ ను అమ్మమని ప్రెజర్ కు గురి చేశారని కూడా నాన్సీ చెప్పారు. ఫిబ్రవరిలో హన్సిక, జ్యోతికి ముంబై సెషన్స్ కోర్టు ముందస్తు బెయిల్ ను మంజూరు చేయగా, ఏప్రిల్ లో వారు ఎఫ్ఐఆర్ ను రద్దు చేయాలని హై కోర్టును ఆశ్రయించారు. ఎఫ్ఐఆర్ లో తన పేరు చూసి షాకయ్యానని హన్సిక తన పిటిషన్ లో పేర్కొనగా, మంగళవారం కోర్టు వారి పిటిషన్ ను తోసిపుచ్చి హన్సికపై విచారణ కొనసాగడానికి ఉత్తర్వులు జారీ చేశారు.


## ఐశ్వర్య ఫోటోలు వాడకూడదు.. హైకోర్టు సంచలన తీర్పు!



సాధారణంగా సెలబ్రిటీలకు పబ్లిక్ లో ఎంత డిమాండ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటు సినిమాల ద్వారా వచ్చిన క్రేజ్ ను.. ఇటు ఎన్నో బ్రాండ్ ఉత్పత్తులు తమ బ్రాండ్లకు అంబాసిడర్లుగా నియమిస్తూ వారి క్రేజ్ ను క్యాష్ చేసుకునే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే మరి కొంతమంది మాత్రం వీరి నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే.. నేరుగా వీరి ఫోటోలను ఉపయోగించి క్యాష్ పొందుతున్న విషయం కూడా తెలిసిందే. అయితే ఇదంతా బాగానే ఉన్నా తమ అనుమతి లేకుండా తమ ఫోటోలను ఉపయోగించి ,తమ పరువుకు భంగం కలిగించేలా కొంతమంది ప్రవర్తిస్తున్నారు అంటూ సెలబ్రిటీలు వాపోతున్నారు. అంతేకాదు ఉపయోగించని చోట ఫోటోలను ఉపయోగించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని.. ఫలితంగా తమ ఇమేజ్ తగ్గిపోతోందని కొంతమంది కోర్ట్ ను కూడా ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ మాజీ విశ్వసుందరి, ప్రముఖ స్టార్ సీనియర్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ కూడా మధ్యవర్తి సహాయంతో కోర్టును ఆశ్రయించగా.. ఏకంగా ఢిల్లీ హైకోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పునిచ్చింది. ఇకపై ఎవరైనా ఐశ్వర్యరాయ్ ఫోటోలు ఉపయోగిస్తే శిక్ష తప్పదు అని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అసలు విషయంలోకి.. తన అనుమతి లేకుండా తన ఫోటోలను ఉపయోగిస్తున్నారు అంటూ ఢిల్లీ హైకోర్టును ఇటీవల ఐశ్వర్యరాయ్ మధ్యవర్తి ద్వారా ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసుపై నేడు ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపి తీర్పునిచ్చింది.

ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఎవరు కూడా ఆమె ఫోటోలు వాడడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఐశ్వర్యరాయ్ ఫోటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవానికి, ప్రతిష్టకు దెబ్బ కలిగించినట్లేనని కోర్టు తెలిపింది. అంతేకాదు ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కూడా కోర్టు స్పష్టం చేయడం గమనార్హం. అలాగే విచారణలో భాగంగా ఐశ్వర్యరాయ్ పిటిషన్ ను పరిశీలించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యు ఆర్ ఎల్ ను వెంటనే తొలగించి బ్లాక్ చేయాలని ఈ కామర్స్ వెబ్సైట్లను, గూగుల్ సహా ఇతర ప్లాట్ఫాములకు కూడా ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నోటీసులు అందిన 72 గంటల్లోపే పిటిషన్ లో ఐశ్వర్య పేర్కొన్నట్టుగా యుఆర్ఎల్ బ్లాక్ చేయాలని.. ముఖ్యంగా వీటిని ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కేంద్రం ఐటీ, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఇక తదుపరి విచారణను జనవరి 15 కు వాయిదా వేయడం జరిగింది.

## నేనిప్పుడు టాప్-10లో లేను.. కానీ చాలా హ్యాపీగా ఉన్నా: సమంత



స్టార్ హీరోయిన్ సమంత ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ ఉంటారన్న విషయం తెలిసిందే. కొంతకాలంగా ఆమె చేసిన వ్యాఖ్యలు.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి సామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మయోసైటిస్ బారిన పడ్డ తర్వాత తనలో వచ్చిన మార్పులు, తెలుసుకున్న విషయాలను పంచుకున్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సామ్.. మయోసైటిస్ తో చేసిన పోరాటం తనను పూర్తిగా ఛేంజ్ చేసిందని తెలిపారు. ఎన్నో కొత్త విషయాలు నేర్పిందని వెల్లడించారు. అంతే కాదు.. అప్పటికీ ఇప్పటికీ తనలో చాలా మార్పులు వచ్చాయని చెప్పిన ఆమె.. లైఫ్ లో వేటికి ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వాలో బాగా తెలిసిందన్నారు. నమ్మేదాన్ని అని తెలిపారు. అలా ఒక సంవత్సరంలో తాను నటించిన ఐదు సినిమాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. అదే తాను విజయమని అనుకున్నానని, ఎప్పుడూ అలాగే అనుకునేదాన్ని అని పేర్కొన్నారు. "ఎప్పుడూ వరుసగా సినిమాల్లో నటించాలి.. పెద్ద బ్లాక్ బస్టర్ చిత్రాల్లో యాక్ట్ చేయాలి.. టాప్-10 నటీనటుల జాబితాలో నేను ఉండాలి.. అని ఎప్పుడూ అనుకునేదాన్ని.. కానీ నా ఆలోచనలో ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. నేను ప్రస్తుతం టాప్-10లో లేను. నేను లీడ్ రోల్ లో నటించిన సినిమాలు వచ్చే రెండేళ్లు అయింది" అని చెప్పారు. తన వద్ద రూ.1000 కోట్లు సినిమాలు లేవని, కానీ ఉన్నంతలో హ్యాపీగా ఉన్నట్లు పేర్కొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com